క్లుప్తంగా

వలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

కొమరోలు: మండలంలో పలు గ్రామ సచివాలయాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో డి.నరసయ్య తెలిపారు. బ్రాహ్మణపల్లె సచివాలయం పరిధి-1, చింతలపల్లె-2, దద్దవాడ, కొమరోలు-1లో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీగా ఉన్నాయని, జూన్ 1వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 3వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించి వలంటీర్లను ఎంపిక చేస్తామని ఎంపీడీఓ వివరించారు.

బేస్తవారిపేట: వలంటీర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ఎస్.చెన్నకేశవరెడ్డి అన్నారు. మండలంలోని బేస్తవారిపేట-2 సచివాలయం పరిధిలో ఎస్సీ (జనరల్), చెట్టిచర్ల, మోక్షగుండం బీసీ (జనరల్) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. జూన్ ఒకటో తేదీలోపు దరఖాస్తులు అందజేయాలని, జూన్ 3న ఇంటర్వ్యూలు, 5వ తేదీన నియామక పత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కొమరోలు: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డి.నరసయ్య తెలిపారు. ఎంపీపీ కామూరి అమూల్య అధ్యక్షతన బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నామని, మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సమావేశంలో పాల్గొనాలని కోరారు. మండల స్థాయి అధికారులు ఆయా శాఖల పరిధిలోని సమాచారంతో తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

పోలీసుస్టేషన్‌కు చేరిన పది ప్రశ్నపత్రాలు



పరీక్ష పత్రాలు తీసుకుంటున్న అధికారులు

తాళ్లూరు: పదో తరగతి సంప్లిమెంటరీ పరీక్షల ప్రశ్నపత్రాలు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరాయి. మండలంలో 218 మంది సప్లిమెంటరీ పరీక్షలు హాజరు కానున్నారు. అందులో ప్రభుత్వ పాఠశాలల్లో 184 మంది, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 34 మంది ఉన్నారు. వీకే ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సరస్వతి ఉన్నత పాఠశాలలు పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలకు ఆంజనేయులు, గోవర్దన్‌లు చీఫ్‌లుగా, జి.శ్రీనివాసరావు, ఎస్.శ్రీనివాసరావులు డిపార్ట్‌మెంట్ అధికారులు (డీఓ)లుగా వ్యవహరించనున్నారు. పరీక్ష పత్రాలను చీఫ్‌లు, డీఓలు తీసుకుని బాక్స్‌ల్లో భద్రపరిచి పోలీసుస్టేషన్‌లో ఉంచారు.

విద్యార్థులకు సన్మానం

గిద్దలూరు రూరల్: వాసవీ క్లబ్ రీజనల్ చైర్మన్ మాగులూరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో మండలంలోని ఉయ్యాలవాడ, సంజీవరాయుడుపేట, కెఎస్‌పల్లె, ముండ్లపాడు, గిద్దలూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారిని గుర్తించి మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో సన్మానం చేశారు. ప్రధానోపాధ్యాయురాలు భారతి, వాసవీ క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నేడు

మార్కాపురం టౌన్: మార్కాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం బుధవారం సాయంత్రం 4 గంటలకు అమరజీవి పొట్టి శ్రీరాములు కౌన్సిల్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ తెలిపారు. కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు హాజరు కావాలని మంగళవారం ఓ ప్రకటనలో కోరారు.

81 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

గిద్దలూరు రూరల్: మద్యం తాగి వాహనాలు నడుపుతూ దొరికిన 81 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ బ్రహ్మనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి 30వ తేదీ వరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 194 మంది, మద్యం తాగి వాహనాలు నడుపుతూ దొరికి 81 మందిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

ఈదురు గాలులకు విద్యుత్ లైన్లు ధ్వంసం

ముండ్లమూరు: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పిచ్చయ్య పర్యటించి ధ్వంసమైన విద్యుత్ స్తంభాలు, వైర్లను పరిశీలించారు. బలంగా వీచిన ఈదురు గాలులకు 11 కేవీ విద్యుత్ స్తంభాలు ధ్వంసమయ్యాయి. నూజిళ్లపల్లి నుంచి వేంపాడు మధ్యలో 11 విద్యుత్ స్తంభాలు, వేంపాడు, నాయుడుపాలెం, బలరాంనగర్ గ్రామాల్లో సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌లు ధ్వంసమయ్యాయి. సోమవారం రాత్రి, మంగళవారం ఈదురు గాలులు బలంగా వీచాయి. ఈ గాలుల ధాటికి సుమారు 45 విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. విద్యుత్ వైర్లు తెగి పడ్డాయి. వాటి విలువ సుమారు నాలుగు లక్షల రూపాయల మేర ఉంటుందని అధికారులు తెలిపారు. స్తంభాలు విరిగి పడటంతో ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచి పోయింది. అధికారులు, సిబ్బంది లైన్ల వెంబటి పర్యటించారు. గ్రామాలకు విద్యుత్ సరఫరాను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాత్కాలికంగా ఏర్పాటు చేశారు.

సంక్షేమమే శ్వాసగా..

వైఎస్సార్ సీపీ అధికారం చేపట్టి నాలుగు వసంతాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు నిర్వహించారు. కేక్ కటింగ్‌ల అనంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషిని పార్టీ నేతలు కొనియాడారు. అభివృద్ధి పనులకు ప్రతిపక్ష టీడీపీ నేతలు సైంధవుల్లా అడ్డుతగులుతున్నా, వెరవకుండా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.



బైక్ ర్యాలీలో వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి

కొనకనమిట్ల: అధికారం చేపట్టినప్పటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. కొనకనమిట్లలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణ యాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలుతో కలిసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శిగినం లక్ష్మీ తిరుపతమ్మ, ఎంపీటీసీ కల్లం సుబ్బమ్మ దిబ్బారెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి, గ్రామ పార్టీ నాయకులు యక్కంటి తిరుపతిరెడ్డి, పునుగోటి కొండారెడ్డి, పగడాల తిరుపతిరెడ్డి, మండలపార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ ఉడుముల కాశిరెడ్డి, బీసీ నాయకులు పాలూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మార్కాపురం టౌన్: పార్టీ పట్టణ అధ్యక్షులు, వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్, తూర్పువీధిలోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ పి.కేశవరావు, ఏఎంసీ చైర్మన్ జీ.శ్రీనివాసరెడ్డి, శ్రీశైలం ట్రస్టు బోర్డు సభ్యురాలు డాక్టర్ కనకదుర్గ, మాజీ మున్సిపల్ చైర్మన్ మీరావలి, కౌన్సిలర్‌లు బుశ్శెట్టి నాగేశ్వరరావు, హర్షిత బాబి, డి.ప్రసాద్, నగేష్, డీవీఆర్, గుంటక వెంకటరెడ్డి, షెక్షావలి, అమిరుల్లాఖాన్, మయూరి కాశిం, శ్రీనివాసులు, అంగం నాగసుధీర్, కరీంబాషా, వనజాక్షి, ముత్తారెడ్డి వెంకటరెడ్డి, చెన్నారెడ్డి, రోజ్‌లిడియా, సూర్యనారాయణరెడ్డి, చాంద్ బాషా, హుస్సేన్, ఉత్తమ్‌కుమార్, డీవీ తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలో ఆరో సచివాలయం ఆవరణలో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి 11వ వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి ఉత్తమ్‌కుమార్ క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఆరో సచివాలయం సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పొదిలి రూరల్: స్థానిక పెదబస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి,ఎస్‌కె నూర్జహాన్ బేగం,జిల్లా కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి,మాజీ కన్వీనరు జి శ్రీనివాసులు, గూడూరి వినోద్, నగర పంచాయతీ బీసీ సెల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పులిగొర్ల శ్రీనివాసులు, మల్లాపురం నరసింహులు, మల్లా హసన్‌వలి, నాయబ్‌రసూల్, ఇంతియాజ్, కొత్తూరి శ్రీను, వెంకటేశ్వరరెడ్డి, కొగర వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

తర్లుపాడు: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి అధ్యక్షతన సంబరాలు నిర్వహించారు. ముందుగా వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి, కేక్ కట్ చేశారు. కోఆప్షన్ సభ్యులు అక్బర్ అలీ, వైస్ ఎంపీపీ కె. చెన్నకేశవులు, సర్పంచ్‌లు పి.వరాలు, డి.పెద్దమస్తాన్, రమణయ్య, తిరుమల బాలసుబ్బమ్మ, కాశయ్య, ఎంపీటీసీలు వి.అంకమ్మ, పార్వతి రమేష్‌రెడ్డి, నాయకులు ఎం.కొండారెడ్డి, మల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శేషయ్య, ఎబినేజర్, కె.రామకృష్ణరెడ్డి, కె.వీరారెడ్డి, జి.బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



కొనకనమిట్లలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఉడుముల, పార్టీ నేతలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల అభ్యున్నతి

గిద్దలూరు రూరల్: రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు అభ్యున్నతి చెందారని ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం నాలుగేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ప్రభుత్వ పాలనపై కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అన్నా మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఏకైక నాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. గ్రామాల అభివృద్ధి కోసం సచివాలయాలు ఏర్పాటు చేశారన్నారు. 31 లక్షల మంది పేదలకు నివేశన స్థలాలు ఇచ్చిన ఘనత మన ముఖ్యమంత్రికే దక్కుతోందన్నారు. చంద్రబాబు మాయ మాటలను ప్రజలు నమ్మరన్నారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కోటా నరసింహులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జీవీ నారాయణ, నరసింహారెడ్డి, బోయళ్ల జనార్దన్‌రెడ్డి, సీఆర్ఐ మురళి, అర్ధవీడు మాజీ ఎంపీపీ రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు.

నాలుగేళ్లలో విప్లవాత్మక సంస్కరణ

దర్శి టౌన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ నాలుగేళ్ల పాలనలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చి ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నందున జనమంతా జగనన్నే మా నమ్మకం.. అంటూ నినదిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. వైఎస్ జగనన్న ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా పట్టణంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ శ్రేణులతో కలిసి కురిచేడు రోడ్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి గడియారం స్తంభం సెంటర్, అద్దంకి రోడ్‌లోని రెడ్డి కాంప్లెక్స్, పొదిలి రోడ్‌లోని డీఎస్పీ కార్యాలయం మీదుగా గడియారం స్తంభం సెంటర్ వరకు నాలుగు కిలో మీటర్ల మేర బైక్ ర్యాలీ ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎమ్మెల్యే స్వయంగా బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యకర్తలు ఉత్సాహంగా జై జగన్..అంటూ నినదిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. రెడ్డి కాంప్లెక్స్ వద్ద, గడియారం స్తంభం వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ మీడియాతో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని..కొనియాడారు. ఆయన 2024లో మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు ప్రజలు సహకరించాల్సిన ఆవశ్యకతను వివరించారు. దర్శిలో సీఎం సహకారంతో నగర పంచాయతీ, డిగ్రీ కళాశాలతో పాటు అనేక అభివృద్ధి పనులకు నిధులు సాధించామని చెప్పారు. తొలుత పార్టీ కార్యాలయం, గడియారం స్తంభం సెంటర్‌లో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి (మహేష్), ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, దర్శి, కురిచేడు ఎంపీపీలు జీఎస్ అచ్చారావు, చంద్రశేఖర్, జెడ్పీటీసీలు మారం వెంకటరెడ్డి, సుధాకర్, దర్శి, తాళ్లూరు వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, ఐ.వెంకటేశ్వరరెడ్డి, రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, సొసైటీ చైర్మన్ వేమిరెడ్డి చెన్నారెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు బత్తిన వెంకటేశ్వర్లు, ఎదురు కోటిరెడ్డి, ఎంపీటీసీల సంఘ అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, కేసరి శ్రీనివాసరెడ్డి, విజిలెన్స్ కమిటీ మెంబర్ సోము అనీల్‌కుమార్‌రెడ్డి, కిక్కిరు రమణారెడ్డి, కట్టికోట హరీష్ పాల్గొన్నారు.



మార్కాపురంలో వైఎస్సార్ విగ్రహానికి నేతల నివాళి



మార్కాపురంలో సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం



పొదిలిలో కేక్‌కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు



తర్లుపాడులో కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ నాయకులు

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్

దర్శి టౌన్: గత పాలన కన్నా ఈ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి మంచి జరిగితేనే రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేయ్యండని చెప్పిన దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. అని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. పట్టణంలోని 10వ వార్డు లంకోజనపల్లి రోడ్‌లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందజేస్తున్నారని పేర్కొన్నారు. ఆయా కుటుంబాలకు సంక్షేమ పథకాల వివరాలతో ఉన్న కరపత్రాలు ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని మహిళలకు చెప్పారు. ఏఎంసీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, ఎంపీపీ జీఎస్ అచ్చారావు, మండల పార్టీ అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి (మహేష్), రాష్ట్ర గ్రీనింగ్ అండ్ బ్యుటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి, కౌన్సిలర్లు బాబూరావు, వార్డు ఇన్‌చార్జి చెరుకూరి జగన్‌మోహన్‌రావు, ఎదురు శ్రీనివాసరెడ్డి, పాశం జయసింహా, అంకాల శ్రీను, గురవయ్య, బాషా, మిల్లర్ బుజ్జి, యర్రయ్య, గంజి వెంకటేశ్వరరెడ్డి, బాదం వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ మేడగం పుల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ మహేష్, డిప్యూటీ తహసీల్దార్ రవిశంకర్, హౌసింగ్ ఏఈ షకీర్, విద్యుత్ ఏఈ ప్రసాద్ పాల్గొన్నారు.



జరిగిన మేలును ఎమ్మెల్యే మద్దిశెట్టికి వివరిస్తున్న లబ్ధిదారులు

కొత్తపాలెంలో..

సంక్షేమ రథసారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రానికి, ప్రజలకు బంగారు భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. పట్టణంలోని రెండో వార్డు (కొత్తపాలెం)లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నివాసానికి వెళ్లి లబ్ధిదారులకు వారు పొందుతున్న లబ్ధి పత్రాలు అందించారు. మహిళలు మంగళ హారుతులిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టికి ఘన స్వాగతం పలికారు.

వైభవంగా తిరుమలనాథుని ఆలయ వార్షికోత్సవం

పెద్దదోర్నాల: మండల పరిధిలోని యడవల్లిలో బాల తిరుమలనాథ స్వామి ప్రథమ వార్షికోత్సవాన్ని భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ, దేశంలోని 150 నదీ జలాలతో అభిషేకం, హోమం, తిరుపతి పండితులతో శ్రీనివాస కల్యాణం జరిపించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేపట్టారు. గోపాలుని హరిహరరావు, యేర్వ మల్లికార్జునరావు, శ్రీరాములు, పాపయ్య పాల్గొన్నారు.



అర్ధవీడు(కంభం):పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అన్నా

విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే పూజలు

అర్ధవీడు (కంభం): మండలంలోని పెద్ద కందుకూరులో మంగళవారం శ్రీరామలక్ష్మణ హనుమత్ సమేత పట్టాభిరామ స్వామి వార్ల నూతన విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు ప్రత్యేక పూజలు

పెద్దారవీడు: మండలంలోని తోకపల్లెలో సీతాలమ్మ, పోలేరమ్మ, పోతురాజు, గొబ్బూరులో ఉయ్యాల పోలేరమ్మతల్లి, పోతురాజు స్వామి ప్రతిష్ఠ మహోత్సవం సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు బాచిమంచి అరుణకుమార్‌శర్మ, కందుకూరి ప్రసాద్‌శర్మల ఆధ్వర్యంలో యాగశాల ప్రవేశం, షోడస్తంభన పూజ, మహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, అగ్ని ప్రతిష్ఠ హోమాలు, అంకురార్పణ, జలాధివాసం, ప్రధాన కలశస్థాపన, మండప దేవతా పూజలు, వాస్తు సర్వగ్నికరణ, అఖండ దీప స్థాపన తదితర పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. భక్తులు స్వామి వారిని దర్శించుకుని కాయకర్పూరం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గొబ్బూరులో బుధవారం ఉదయం రాష్ట్రస్థాయి సీనియర్ ఒంగోలు జాతి వృషభరాజుల బలప్రదర్శన పోటీలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.



ప్రత్యేక అలంకరణలో సువర్చలా సమేత అభయాంజనేయస్వామి

ఆంజనేయా పాహిమాం

కొనకనమిట్ల: మండలంలోని గొట్లగట్టు శ్రీఅభయాంజనేయస్వామి ఆలయంలో భక్తులు విశేష పూజలు చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం పదహారు రోజుల పండగ నిర్వహించారు. అభయాంజనేయస్వామి, సువర్చలాదేవి మూలవిరాట్లను ప్రత్యేకంగా అలంకరించి ఏకాంత సేవ చేశారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నైవేద్యాలు సమర్పించారు. భజనల అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

చంద్రబాబుది తెప్ప తగలేసే మనస్తత్వం

- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

యర్రగొండపాలెం: ఏరు దాటిన తరువాత తెప్ప తగలేసే మనస్తత్వం ఉన్న వ్యక్తి చంద్రబాబుదని, ఎన్నికలు ముందు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకొని ఆ తరువాత విస్మరించే రకమని, దోపిడీ దొంగల్లా రాష్ట్రాన్ని దోచుకోవడమే పనిగా పెట్టుకుంటారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ విమర్శించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక రాజీవ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విలేకరులతో మాట్లాడారు. గత టీడీపీ పాలన మొత్తం అవినీతిమయమేనన్నారు. ఎన్నిలు వస్తున్నాయంటే చాలు చంద్రబాబు ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమాలన్నీ మొదలపెడతారన్నారు. డ్వాక్రా రుణాలు మాఫీ పేరుతో అక్కచెల్లెమ్మలను చంద్రబాబు దగా చేశారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావిస్తూ రాష్ట్రాభివృద్ధి రథాన్ని పరుగులు పెట్టిస్తున్నారని కొనియాడారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పీడీసీసీబీ డైరెక్టర్ మూడమంచు బాలగురవయ్య, పార్టీ కన్వీనర్లు కె.ఓబులరెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, ఎస్.పోలిరెడ్డి, జి.వెంకటరమణారెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి రాష్ట్రం పరుగులు పెడుతోందని, నాలుగేళ్ల తమ ప్రభుత్వ కాలంలో ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నామని మంత్రి సురేష్ పేర్కొన్నారు. మంగళవారం గంగపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ సారథిని మరోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 9 మంది రైతుల చుక్కల భూములకు విముక్తి కలిగించే పత్రాలను మంత్రి అందజేశారు. జలజీవన్ మిషన్ కింద ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. డీఎల్‌డీవో సాయికుమార్, తహసీల్దార్ కె.దాస్, పీఆర్ డీఈ బి.సుబ్బారెడ్డి, డీఆర్‌డీఏ కోఆర్డినేటర్ కె.లక్ష్మిరెడ్డి, ఏవో పి.వెంకటేశ్వర్లు, ఎంఈఓ పి.ఆంజనేయులు, ఏఈలు శ్రీకాంత్, అల్లూరయ్య, అంజిరెడ్డి, ఏపీవో నాగేశ్వరరావు, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాష, మండల పార్టీ అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి పాల్గొన్నారు.



లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

చుక్కల భూముల రైతులకు పట్టాల పంపిణీ

గిద్దలూరు రూరల్: చుక్కల భూముల రైతులకు ఎమ్మెల్యే అన్నా రాంబాబు స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం పట్టాలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ చుక్కల భూములు కలిగిన రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిందన్నారు. మండలంలోని 29 మంది రైతులకు పట్టాలను రెవెన్యూ శాఖ అధికారులు అందజేశారు. తహసీల్దార్ కె.విజయకుమారి, డీటీ ప్రసాదరావు, కొమరోలు జెడ్పీటీసీ వెంకట నాయుడు, వైఎస్సార్ సీపీ నాయకులు నరసింహారెడ్డి, గర్రె శ్రీనాథ్ ఉన్నారు.




పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అన్నా

గ్రావెల్ రోడ్డు పనులు ప్రారంభం

అర్ధవీడు (కంభం): మండలంలోని గన్నేపల్లిలో రూ.10 లక్షలు జిల్లా పరిషత్ నిధులతో నిర్మించనున్న గ్రావెల్ రోడ్డుకు ఎంపీపీ వెంకట్రావు, జెడ్పీటీసీ సభ్యురాలు చెన్ను విజయ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ రోడ్డు ద్వారా పంట పొలాలకు వెళ్లేందుకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. పంచాయతీరాజ్ ఏఈ ఆంజనేయరెడ్డి, సర్పంచ్ బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేత





కలెక్టర్ నుంచి పురస్కారం అందుకుంటున్న పొదిలి, వైపాలెం విద్యార్థులు

పొదిలి రూరల్/యర్రగొండపాలెం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థినులు వెలుగు ప్రత్యూష, సురేఖ ఈ నెల 29న కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ చేతులమీదుగా పురస్కారాలు అందుకున్నారు. స్థానిక బీసీ హాస్టల్లో ఉంటూ చదువులో రాణించిన వీరిని ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ అభినందించారు. అలాగే టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన స్థానిక ప్రభుత్వ బీసీ హాస్టల్‌కు ఉత్తమ అవార్డు దక్కింది. ఒంగోలులో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ చేతులమీదుగా వై.రాజనరేంద్ర, హాస్టల్ వార్డెన్ కేసీహెచ్ వెంకటేశ్వర్లు ప్రతిభా అవార్డులు అందుకున్నారు.